క్లుప్తంగా

వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో స్వామి

పొదలకూరు : పట్టణంలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామి అమ్మవార్లకు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. అభిషేకాలు, పూజలు జరిపించారు. పల్లకిసేవ వైభవంగా జరిగింది. భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

సర్వేపల్లిలో మంత్రి కాకాణి ప్రచారం నేడు

వెంకటాచలం : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదివారం మండలంలోని సర్వేపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తారని వైస్ ఎంపీపీ కనుపూరు కోదండరామిరెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటలకు సర్వేపల్లి, సాయంత్రం నాలుగు గంటలకు ఇస్కపాళెం, రాత్రి 7 గంటలకు నిడిగుంటపాళెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేస్తారని తెలియజేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.


గణనాథునికి విశేష పూజలు



విశేషాలంకరణలో స్వామి

మనుబోలు : మనుబోలు బీసీ కాలనీ సమీపంలోని వరసిద్ధి వినాయక ఆలయంలో స్వామివారికి శనివారం విశేష పూజలు జరిగాయి. అర్చకుడు శ్రీనివాసులు సుగంధ ద్రవ్యాలతో స్వామివారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. అనంతరం విశేష పూజలు జరిపించి భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు వినాయకుని దర్శించుకున్నారు.

కృష్ణపట్నం పీఏసీఎస్ అధ్యక్షుడి మృతి



కందలూరు వెంకటరామిరెడ్డి (ఫైల్)

ముత్తుకూరు : మండలంలోని కృష్ణపట్నం పీఏసీఎస్ అధ్యక్షుడు కందలూరు వెంకటరామిరెడ్డి(85) శనివారం నెల్లూరులో మృతి చెందారు. ఈయన కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈయన స్వగ్రామం మల్లూరు పంచాయతీ రామాపురం గ్రామం.

డిగ్రీ పరీక్షలకు 893 మంది హాజరు

వెంకటాచలం: విక్రమ సింహపురి యూనివర్సిటీ (వీఎస్‌యూ) పరిధిలోని అనుబంధ కళాశాలల్లో శనివారం నిర్వహించిన డిగ్రీ పరీక్షలకు 63 మంది గైర్హాజరయ్యారని పరీక్షల నిర్వహణాధికారిణి డాక్టర్ మధుమతి తెలిపారు. ఉదయం నిర్వహించిన ఐదు, ఆరో సెమిస్టర్ పరీక్షలకు 113 మంది విద్యార్థులకు గానూ 107 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన నాలుగో సెమిస్టర్ పరీక్షకు 846 మందికి గానూ 786 మంది హాజరయ్యారని తెలియజేశారు.

ఇళ్లలో చోరీ

మనుబోలు : మనుబోలు మండల కేంద్రం అంబేడ్కర్ నగర్‌లో శుక్రవారం రాత్రి రెండు ఇళ్లలో చోరీ జరిగింది. గుర్తుతెలియని దుండగులు శుక్రవారం అర్ధరాత్రి దాటిన తరువాత మెడిబల్లి వినోద్, రాజనాల బ్రహ్మయ్య ఇళ్లలో ప్రవేశించి నగదు, బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్లను చోరీ చేశారు. వినోద్ ఇంట్లో రూ.24 వేల నగదు, మూడు జతల కమ్మలు, బ్రహ్మయ్య ఇంట్లో ఒక ఉంగరం, రెండు సెల్‌ఫోన్‌లు అపహరించినట్లు బాధితులు తెలిపారు. ఈ మేరకు వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వైఎస్సార్‌సీపీకి విశేషాదరణ



మంత్రి కాకాణి ప్రచారానికి తరలివచ్చిన ప్రజలు

పొదలకూరు : సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో వైఎస్సార్‌సీపీకి విశేషాదరణ లభిస్తోంది. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి తమ ఓటు వైఎస్ జగనన్నకే అంటూ సంతోషంగా చెబుతున్నారు. మండలంలోని ఇనుకుర్తి, ముదిగేడు, డేగపూడి గ్రామాల్లో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విశేష స్పందన లభించింది. ఈ పంచాయతీలు తొలి నుంచి కాకాణి కుటుంబానికి కంచుకోటగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగత, సత్కారాలు పలికారు. ఇనుకుర్తి, డేగపూడి పంచాయతీలు తన తండ్రి కాకాణి రమణారెడ్డి హయాం నుంచి పటిష్టంగా ఉన్నట్లు కాకాణి తెలిపారు. రెండు పంచాయతీల పరిధిలో రూ.కోట్లు వెచ్చించి మౌలిక సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. కండలేరు ఎడమగట్టు కాలువ ద్వారా ముదిగేడు, ఇనుకుర్తి గ్రామాలకు సాగునీటిని అందించినట్లు తెలియజేశారు. కండలేరు జలాశయం నుంచి ప్రత్యేక పైప్‌లైన్ ద్వారా ఈ గ్రామాలకు తాగునీటిని అందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మిగిలిపోయిన అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మస్తానయ్య, రమణయ్య, పెంచలరెడ్డి, మండి ఓబుల్‌రెడ్డి, పీ.నారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ జీ.పెంచలయ్య, పులి వెంకట్రామిరెడ్డి, పులి కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, గంగవరపు ఈశ్వరరెడ్డి, వి.వెంకటేశ్వర్‌రెడ్డి, టి.శ్రీనివాసులు, రేణంగి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో 35 కుటుంబాల చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన మడమనూరు వాసులు

మనుబోలు : మండలంలోని మడమనూరు గ్రామంలో 35 ఎస్సీ, ఎస్టీ కుటుంబాల వారు టీడీపీని వీడి మంత్రి కాకాణి సమక్షంలో శుక్రవారం రాత్రి వైఎస్సార్‌సీపీలో చేరారు. మంత్రి కాకాణి తన ఎన్నికల ప్రచారంలో భాగంగా మడమనూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మారంరెడ్డి ప్రదీప్‌రెడ్డి, కొండూరు రామచంద్రారెడ్డి, పసుపులేటి రవి ఆధ్వర్యంలో వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. మంత్రి కాకాణి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో సోమిరెడ్డి ముఖం చాటేస్తే కాకాణి అండగా నిలిచి సాయం అందించాడని తెలిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పథకాల వల్లే తామంతా సంతోషంగా ఉన్నామని తెలియజేశారు.

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా



రాజీనామా పత్రాలను ఇస్తున్న వలంటీర్లు

మనుబోలు : మండలంలోని జట్లకొండూరు పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామ వలంటీర్లందరూ శనివారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. మొత్తం 13 మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి వెంకటరమణకు అందజేశారు. వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు ఇవ్వలేకుండా తాము విధుల్లో ఉండి ఉపయోగం ఏముందని, అందుకే రాజీనామా చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా తులసీరామ్ మాట్లాడుతూ ఐదేళ్ల పాటు తమ గ్రామానికి అన్నివిధాలా అండగా నిలిచిన మంత్రి కాకాణిని మరోసారి ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు.

ఆరుగురు వలంటీర్ల రాజీనామా

చేజర్ల : మండలంలోని మాముడూరుకు చెందిన ఆరుగురు వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. చేజర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కరిముల్లాకు వారు రాజీనామా పత్రాలను అందజేశారు.

12న ఉచిత ఉపనయనాలు

ఆత్మకూరు : ఆత్మకూరు సీమ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ శంకర్ జయంతి రోజు ఆదివారం స్థానిక శివాలయంలో ఉచిత ఉపనయనాలు నిర్వహించనున్నట్లు ఆ సేవా సంఘ అధ్యక్ష, కార్యదర్శులు మేళ్ల చెరువు శివకుమారశర్మ, వాకాటి మురళీ తెలిపారు. శివాలయ ప్రాంగణంలో వారు శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 9 నుంచి కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. పూర్తి వివరాలకు 94404 65814, 92950 05000 నంబర్లను సంప్రదించాలన్నారు.

వృద్ధుల అగచాట్లు



ఈ ఫొటోలోని వ్యక్తిపేరు మానికల బంగారయ్య, కోవూరు వాసి. వయస్సు 80 సంవత్సరాలు. పింఛన్ నగదు కోసం గత రెండు రోజుల నుంచి కోవూరులోని ఎస్‌బీఐ వద్దకు తిరుగుతున్నారు. ఇప్పటికీ పింఛన్ డబ్బులు పడలేదని బ్యాంకు వారు చెప్పారు. తొలిరోజు గంటల తరబడి బ్యాంకు వద్ద క్యూలో నిలబడితే ఆ అకౌంట్ ప్రస్తుతం యాక్టీవ్‌గా లేదని మరుసటి రోజు రావాలని చెప్పారు. మళ్లీ బ్యాంక్‌కు వెళ్తే డబ్బులు పడలేదని వారు తేల్చేశారు. అక్కడి నుంచి సచివాలయానికి వెళ్తే వారు బ్యాంకులో డబ్బులు పడ్డాయని చెబుతున్నారు. మరలా బ్యాంక్‌కు వెళ్తే అర్జీ పెట్టాలని సూచించారు. అర్జీ పెట్టుకున్నా ఉపయోగం లేకపోవడంతో వెనుతిరగాల్సి వచ్చింది. దీంతో ఈనెల ఎలా గడిచేది అంటూ బాధపడుతున్నారు.

కోవూరు : ప్రతి నెలా ఒకటో తేదీన అవ్వాతాతలు, దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం వలంటీర్ల ద్వారా ఠంచన్‌గా ఇంటి వద్దే పింఛన్ అందిస్తుండగా.. చంద్రబాబు, ఆయన అనుచరగణం అగచాట్లు తెచ్చిపెట్టింది. వలంటీర్ల సేవలను అడ్డుకుని పింఛన్ నగదు లబ్ధిదారులకు ఇంటి వద్దే అందకుండా చేయడంతో వారు నానా తిప్పలు పడుతున్నారు. పింఛన్ నగదు కోసం తీవ్రమైన ఎండలో బ్యాంకుల వద్ద వృద్ధులు పడిగాపులు కాయాల్సి వస్తోంది. నగదు డ్రా చేసుకోవడానికి గంటల తరబడి క్యూలో ఎదురుచూడాల్సి వచ్చింది. గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రంలో ఉన్న బ్యాంకుల వద్దకు రావడానికి అవ్వాతాతలు నానా ఇబ్బందులు పడ్డారు. చంద్రబాబు పాలనలో పింఛన్ నగదు కోసం పడిన అవస్థలు గుర్తుకువచ్చాయని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకుల్లో జిల్లా యంత్రాంగం లబ్ధిదారుల కోసం ఏర్పాట్లు చేసినప్పటికీ ప్రయోజనం లేకుండాపోయింది.



పింఛను డబ్బులు పడలేదని వెనుదిరుగుతున్న వృద్ధులు

ఇంత కక్ష సాధింపు అవసరమా..



మాలాంటి వృద్ధులపైనా చంద్రబాబు ప్రతాపం చూపేది. మాపై కక్ష సాధింపు ఎందుకు. వృద్ధుల ఉసురు చంద్రబాబుకు తప్పక తగులుతుంది. హాయిగా ఇంటి వద్ద పింఛన్ తీసుకునే మమ్మల్ని రోడ్డు పాలు చేశాడు. ఇంటికి వచ్చే వలంటీర్లను రాకుండా చేసిన చంద్రబాబుకు తగిన గుణపాఠం చెబుతాం.

– గోద సుబ్బమ్మ, పడుగుపాడు.

టీడీపీలో అవినీతి అక్రమాలు

- ప్రశాంతిరెడ్డి ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్య

కోవూరు, ఇందుకూరుపేట : టీడీపీ పాలనలో అవినీతి, అక్రమాలు, కరువు కాటకాలే... అంటూ సర్వేపల్లి మాజీ ఎమ్మెల్యే సీపీ శేషారెడ్డి అన్నారు. టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన పై వ్యాఖ్యలు చేసి నాలుక కరుచుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. ఇందుకూరుపేట మండలంలోని నిడిముసలి గ్రామంలో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమెతో పాటు పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సీపీ శేషారెడ్డి పాల్గొన్నారు. ఈ క్రమంలో ఆయన తన మనస్సులోని మాటలు బయట పెట్టారు. ఇదిలా ఉంటే ఆయన ప్రసంగంలోని మాటలు అనుకోకుండా దొర్లాయని చెప్పుకోవడం కొసమెరుపు. అంతే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పొగిడేలా మాట్లాడడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.

చంద్రబాబు మేనిఫెస్టో బూటకం



ఇందుకూరుపేట : ఎన్నికల ప్రచారంలో పూజారెడ్డి



బుచ్చిరెడ్డిపాళెం రూరల్: కాగులపాడులో..



వెంకటాచలంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న కాకాణి పూజిత

- వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి

కోవూరు : చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ఒట్టి బూటకమని, ఐదేళ్లు మేలు చేసిన వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తనయుడు నల్లపరెడ్డి రజత్ కుమార్‌రెడ్డి కోరారు. కోవూరు పంచాయతీ పరిధిలోని పలు వార్డుల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత చంద్రబాబు పాలనకు, జగనన్న పాలనకు మధ్య తేడాను గమనించి జనరంజక పాలనకు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల వేళ చంద్రబాబు అలివికాని హామీలు ఇచ్చి, ఒక్కటీ నెరవేర్చకుండా వదిలేయడం గతంలో మనం ఎన్నోసార్లు చూశామన్నారు. ఇలాంటి మోసపూరిత వాగ్దానాలను నమ్మవద్దన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని, ఎంపీగా విజయసాయిరెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, పార్టీ నేతలు దుర్గాభాస్కర్, విజయ్‌కుమార్, మదన్, సురేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పేదలు, పెత్తందారుల మధ్య పోటీ

ఇందుకూరుపేట : పేదలు, పెత్తందారుల మధ్య జరిగే పోటీలో వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలని ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కోడలు పూజారెడ్డి కోరారు. మండలంలోని గంగపట్నం పల్లిపాళెం గ్రామంలో శనివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డిని, ఎంపీగా విజయసాయిరెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మావులూరు శ్రీనివాసులురెడ్డి, ఏపీడీఎల్‌డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, పార్టీ నేతలు పంబాల జనార్దన్‌రెడ్డి, వేణుంబాక మహీధర్‌రెడ్డి, దండిగుంట ఫణీంద్రనాయుడు, మారుబోయిన సంతోష్‌గౌడ్, వెంకటేశ్వర్లు, సుబ్రహ్మణ్యం, ఫక్కీరయ్య తదితరులు పాల్గొన్నారు.

కాగులపాడులో..

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: మండలంలోని కాగులపాడు గ్రామంలో గ్రామ, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో కరపత్రాలు అందజేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రజలు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న పాలనకు అండగా నిలవాలి

వెంకటాచలం: అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన జగనన్న పాలనకు ప్రజలు అండగా నిలవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె కాకాణి పూజిత కోరారు. మండల కేంద్రమైన వెంకటాచలంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని అన్ని కాలనీల్లో తిరిగి జగనన్న పాలనలో ప్రజలకు జరిగిన మేలు గురించి వివరించారు. సర్వేపల్లి నియోజకవర్గాన్ని కోట్లాది నిధులతో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అభివృద్ధి చేయించారని తెలియజేశారు. కరోనా కష్టకాలంలో రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేనివిధంగా ప్రజలకు మంత్రి కాకాణి అండగా నిలిచారని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు రూ.3 కోట్ల విలువ చేసే నిత్యావసర సరుకులు పంపిణీ చేయించారని, మరోసారి ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు మందల వెంకటశేషయ్య, మందల పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

కాకాణిని గెలిపించండి

మనుబోలు : ఐదేళ్ల పాటు పేదలకు అండగా నిలిచిన కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఓటు ద్వారా ఆశీర్వదించి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. మనుబోలు బీసీకాలనీ, కోదండరామపురంలో వైఎస్సార్‌సీపీ నేతలు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలు అమలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, దాసరి భాస్కర్‌గౌడ్, ముంగర రవీంధర్‌రెడ్డి, దాసరి మహేంద్రవర్మ, పార్థు, చలగల దయాకర్, చల్లా నవకోటి, ఎస్డీ రఫీ, గిద్దంటి రమణయ్య, దువ్వూరు సుధాకర్‌రెడ్డి, ఒలిపి శ్రీను, కోసూరు కోటేశ్వరగౌడ్, తుపాకుల గిరి తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి

విడవలూరు : పేదలకు మేలు చేసిన జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సోదరుడు నల్లపరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. స్థానిక ఇందిరమ్మ కాలనీ, ఇళగాలమ్మ గుంట, హరిజనవాడ, ముస్తారెడ్డిగుంట, తుమ్మగుంట, పటేల్ నగర్ కాలనీల్లో ఆయన కుమారుడు రాహిన్‌రెడ్డితో కలిసి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యేగా నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూండ్ల అచ్యుత్‌రెడ్డి, పార్టీ మండల గౌరవాధ్యక్షుడు కాటంరెడ్డి నవీన్‌రెడ్డి, నాయకులు మురళీరెడ్డి, కృష్ణారెడ్డి, రవీంద్రరెడ్డి, బుజ్జిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విడవలూరు : ఎన్నికల ప్రచారంలో నల్లపరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డి

కాకాణి విజయం తథ్యం

తోటపల్లిగూడూరు : రానున్న ఎన్నికల్లో కాకాణి గోవర్ధన్‌రెడ్డి విజయం తథ్యమని నెల్లూరు ఏఎంసీ డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యంగౌడ్ అన్నారు. తోటపల్లిగూడూరులోని గమళ్లపాళెంలో శనివారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యంగౌడ్ మాట్లాడుతూ ప్రజలు వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మన్నెం చిరంజీవులగౌడ్, అన్నం హరిప్రసాద్, పాకం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

తోటపల్లి పంచాయతీలో..

తోటపల్లి పంచాయతీ కామాక్షినగర్‌లో స్థానిక నాయకుడు ఈదూరు రామాచార్యులు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు దాన రాజేష్, దాన స్వాతి, ఎంబేటి వీరరాఘవులు, రాజా, రాజేశ్వరి, మణి, ఇజ్రాయిల్, చెంచమ్మ తదితరులు పాల్గొన్నారు.



మనుబోలు: యాచవరంలో..



తోటపల్లిగూడూరు గమళ్లపాళెంలో..



తోటపల్లిగూడూరు : కామాక్షినగర్‌లో..